APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



ఎస్ఎల్బీసీలో ముమ్మరంగా గాలింపు చర్యలు 2లో



'నీలగిరివార్త' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, విలేకరులకు ఉగాది శుభాకాంక్షలు - యాజమాన్యం, నీలగిరివార్త

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 30-03-2025 | సంపుటి : 15 | సంచిక : 245 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన

- వారి సమస్యలు తీర్చేందుకు ఎప్పుడూ సిద్ధమే
- ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్

**కొడంగల్- నీలగిరివార్త :**
తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో... ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని... మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

- సిఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ
- నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి

**సిమ్లా- నీలగిరివార్త :**
తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.



## హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

- ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు
- భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయ-మైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై

మిగతా 2వ పేజీలో...



## తెలంగాణలో కొత్త సర్వే!

- బీఆర్ఎస్‌కు 100 సీట్లు పక్కా
- కాంగ్రెస్ ఇంటర్నల్ సర్వే పేరుతో సోషల్ మీడియాలో వార్తలు
- బీజేపీ పుంజుకొని రెండవ స్థానాన్ని దక్కించుకోనున్నట్లు వెల్లడి
- ఎమ్ఐఎం 7 నుంచి 8 స్థానాలు

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు రోజురోజుకు హాట్ హాట్ గా మారుతున్నాయి. ఇలాంటి నేపథ్యం లో కాంగ్రెస్ ఇంటర్నల్ సర్వే నిర్వహించినట్లు గులాబీ పార్టీ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. సర్వే ప్రకారం గులాబీ పార్టీకి 85 నుంచి 87 స్థానాలు వస్తాయని ప్రచారం జరుగుతోంది. అదే కాంగ్రెస్ పార్టీకి మాత్రం 8 నుంచి 10 సీట్లు మాత్రమే దక్కుతాయని కాంగ్రెస్ ఇంటర్నల్ సర్వే తేల్చి చెప్పిందట. ఇక భారతీయ జనతా పార్టీకి 15 నుంచి 17 స్థానాలు దక్కుతాయని వెల్లడించిందట. ఎప్పటిలాగే ముస్లిం పార్టీ ఐనాఎమ్ఐఎం 7 నుంచి 8 స్థానాలు వస్తాయని చెబుతున్నారు. అంటే ప్రతిపక్షంలో ఉన్న గులాబీ పార్టీని తెలంగాణ ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మూడవ స్థానానికి పడిపోయే ప్రమాదం ఉన్నట్లు ఈ సర్వే తేల్చేసిందని ఈ సమాచారం తెలుపుతోంది. ఇక భారతీయ జనతా పార్టీ

మిగతా 2వ పేజీలో...



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు వెసులుబాటు

- 31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో మార్చి 31న రంజాన్ సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఎల్ఆర్ఎస్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31 లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది. ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే

మిగతా 2వ పేజీలో...

## బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధి చాటుకోవాలి

- నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు
- మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత

**హైదరాబాద్- నీలగిరివార్త :**
బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు



బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేష-న్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు

మిగతా 2వ పేజీలో...

## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం


- దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
- సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
- నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**సూర్యాపేట- నీలగిరివార్త :**
సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో



మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం

మిగతా 2వ పేజీలో...



## ఐపిఎల్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

- రూ. 55వేల నగదు, బ్యాంక్ ఖాతాల్లో రూ.22 లక్షలు సీజ్
- బెట్టింగ్ ముఠాతో సంబంధమున్న మరో ముగ్గురు ఫంటర్లు అరెస్ట్

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) జరుగుతున్న నేపథ్యంలో నగరంలో జోరుగా బెట్టింగ్ లు సాగుతున్నాయి. హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టును మియాపూర్ ఎస్ వో టి పోలీసులు బట్టబయలు చేశారు. హఫీజ్ పేట లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో

మిగతా 2వ పేజీలో...

## ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా

- జీతాలివ్వడానికే కష్టంగా మారిన పరిస్థితి
- ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు
- భవిష్యత్‌లో మళ్లీ అప్పులు పుట్టని పరిస్థితి
- ఏకకాలంలో ఎన్నికలు దేశానికి శ్రేయస్కరం
- ఇందిరాగాంధీ ప్రభుత్వాలను కూల్చడంతోనే అడపాదడపా ఎన్నికలు
- విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**విజయవాడ- నీలగిరివార్త :**
ఫ్రీ పథకాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెలంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచించాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్ళు, ప్రభావం పై విజయవాడలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ న్యాయమూర్తి బి.శివశంకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతు.. ఒక రాష్ట్రం అడ్డు అదుపు లేకుండా అప్పు తెస్తే తరువాత ప్రభుత్వాలు ఏమైపోవాలి.. అధికారంలోకి రాకముందు, వాగ్దానాల సమయంలో తెలీదు.. అధికారంలోకి వచ్చాక మొదటి తారీఖు జీతాలు ఇవ్వడానికి కుదరదు.. ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులు ఉండాలి.. చదువు, వైద్యం మా-త్రమే ఉచితం కావాలి.. అనవసరపు ఉచితాలు ఇస్తూపోతే విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వలేం చేపను పట్టుకోవడ నేర్పించు.. తెచ్చి నోట్లో పెట్టొద్దని వెంకయ్య నాయుడు సూచించారు. రాజకీయాలు విరమించి ప్రజాజీవనంలో మాత్రమే పాల్గొంటున్నా.. రాజ్యాంగంలో ఉన్నత పదవి నుంచి వచ్చాక రాజకీయాలు మాట్లాడకూడదు.. పదవీ విరమణ చేసాను కానీ పెదవి విరమణ చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయంగా కనిపించని రాజకీయ అంశాలు మాట్లాడతాను.. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై అర్థవంతమైన చర్చ జరగాలి.. వ్యతిరేకించే వారు వ్యతిరేకించినా.. ప్రజలు అంటే దేశం ఒక నిర్ణయానికి రావాలి.. పార్లమెంటు ఉభయసభలకు, అసెంబ్లీల సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అన్నారు. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి.. ఆ తరువాత 1967 వరకూ ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగాయి.. అప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు కాదంటున్నారో వారే చెప్పాలని అన్నారు. ఏకకాలం ఎన్నికలు కొత్త ఏమీ కాదు.. ఈ ఎన్నికలు ఒకేసారి జరిగితే కేంద్రానికి లాభం ఉంటుందనే దానిలో పస ఎంతుందో వాళ్ళే చెప్పాలి.. స్థానిక పరిపాలన, జాతీయ పరిపాలన ఎవరు

మిగతా 2వ పేజీలో...

## ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టిడిపి

- టిడిపిలో కార్యకర్తలే ఫస్ట్.. తరవాతే నాయకులు
- మనమంతా వారసులమే కానీ..నాయకులం కాము
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి

**అమరావతి- నీలగిరివార్త :**
ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని.. పెత్తందారులం కాదన్నారు. 'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్.. తర్వాతే నాయకులన్నారు. మంచికి మంచిగా ఉంటా.. లేదంటే తాట తీస్తానని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందే అని అన్నారు. పార్టీలో కొత్తవాళ్లు, పాత వాళ్లు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి ఉండదన్నారు. కార్యకర్తల్లో జోష్ తగ్గినప్పుడే ఇతర పార్టీలకు



మిగతా 2వ పేజీలో...

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 29-3-2025





## రోడ్లపైనే వ్యాపారాలు .. పట్టించుకోని అధికారులు



**తాండూరు / నీలగిరి వార్త ప్రతినిధి:**
రోడ్లపైనే వ్యాపారాలు చేపడుతున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ప్రధాన రోడ్లపైనే పండ్ల వ్యాపారాలు, వాహనాల పంచర్ దుకాణాలు ఏర్పాటు చేయడం కారణంగా వచ్చి పోయే ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతుంది. తాండూర్ పట్టణంలోని ఇందిరా చౌక్, చెంచోల్లి రోడ్డు, బస్టాండ్, వినాయక చౌక్ ప్రాంతాలలో నడిరోడ్లపైనే వ్యాపారాలు చేపడుతున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రధానంగా ఇందిరా చౌక్ నుంచి చించోలి రోడ్డు మార్గంలో అదేవిధంగా బస్టాండ్ రోడ్డు మార్గంలో వాహనాలు అధికంగా తిరుగుతుంటాయి. ఇష్టానుసారంగా రోడ్లపై వ్యాపారాలు చేస్తుండడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రోడ్లపై వ్యాపారాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ముస్లింల రక్షణ, అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నాం

**మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తుంది.**

**రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**కూకట్ పల్లి మార్చి 29 నీలగిరి వార్త**
ముస్లింల రక్షణ, అభివృద్ధి, సంక్షేమం కొరకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మసీద్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తూ అన్ని మతాల ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ పవిత్ర రంజాన్ మాసం ప్రార్థనలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అల్లా దీవెనలతో మీ జీవితాలు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మిత్రులతో కలిసి మసీదులో ప్రార్థనలు చేయటం చాలా ఆనందంగా ఉందని, ఎన్నోఏళ్ళుగా నా గెలుపులో కుటుంబ సభ్యులుగా వెన్ను వెంటున్న ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటానని అన్నారు. జిల్లాలో ఉపవాసం ఉంటున్న ముస్లిం మిత్రులందరికీ ముందుగా పవిత్ర రంజాన్ పర్వ దిన శుభాకాంక్షలు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో అన్ని కులాలు, అన్ని మతాలు అన్నదమ్ముళ్ల కలిసి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడా కుల అశోక్ ,జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో ముస్లిం మత పెద్దలు, సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపంగు రమేష్‌కు బంగారు నంది అవార్డు

**ఉత్తమ సోషల్ వర్కర్ గా జాతీయ ప్రతిభా పురస్కారంఎమెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు ప్రదానం**

**సినీ,రాజకీయ ప్రముఖుడు బాబుమోహన్ చేతులమీదుగా పురస్కారం**



**మునగాల ప్రతినిధి (పాతకోట్లనాగరాజు) నీలగిరివార్త: మార్చి29**

మునగాల: కోదాడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుండెపంగు రమేష్ తాను చేసిన విశిష్ట సామాజిక సేవలను గుర్తించిన హైదరాబాద్ కు చెందిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ జాతీయ ఉత్తమ్ సోషల్ వర్కర్ గా బంగారు నంది అవార్డు ప్రకటించింది. కోదాడకు చెందిన గుండెపంగు రమేష్ కు ఈ పురస్కారం దక్కడంపై పట్టణానికి చెందిన ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు. శనివారం హైదరాబాదులోని బిఎం బిర్లా సైన్స్ మ్యూజియంలో వివిధ రంగాల సామాజిక సేవలలో విశిష్ట సేవలు అందించిన, వారికి జాతీయ పురస్కారాలు పేరిట బంగారు నంది అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా సినీ నటుడు,కమెడియన్,పొలిటీషియన్ బాబుమోహన్ చేతుల మీదుగా ఉత్తమ సోషల్ వర్కర్ గా జాతీయ పురస్కారం,బంగారు నంది అవార్డును అందుకున్నట్లు అవార్డు గ్రహీత గుండెపంగు రమేష్ తెలిపారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ, గత 20 సంవత్సరాల నుంచి రక్తదానం, నేత్రదానం లాంటి సేవా కార్యక్రమాలే కాకుండా ఎన్నో సామాజిక,సంక్షేమ,సేవా కార్యక్రమాలను చేశానని, వ్యక్తిగతంగా 50 సార్లు రక్తదానం చేసి,6వేల యూనిట్ల రక్తాన్ని దాతలు నుండి సేకరించి,రక్తం అవసరమైన రోగులకు,ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరమైన వారికి,రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు, యాక్సిడెంట్లో ప్రమాదాల ద్వారా రక్తాన్ని కోల్పోయినవారికి, స్వచ్ఛందంగా ఉచితంగా రక్తదానం చేయించడం జరుగుతుందని,ఇవేకాక మొక్కలు నాటడం,ఎయిడ్స్ పై అవగాహన సదస్సులు, నేత్రదాన కార్యక్రమాలు,రక్తదాతలకు అవార్డుల ప్రధానోత్సవం,ప్రమాద భీమా పట్టాలు పంపిణి, జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు లాంటి ఎన్నో సామాజిక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారు నా సేవలను గుర్తించి జాతీయ పురస్కారం, బంగారం నంది అవార్డుతో సత్కరించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బెట్టింగ్ యాప్స్ అంటే ఏమిటి..? కొన్ని యాప్స్ పేర్లు చెప్పండి...?

నీలగిరి వార్తతో పోలీసుల సమాధానం..

బెట్టింగ్ యాప్స్ అనేవి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు, ఇవి వినియోగదారులు డబ్బు పెట్టి క్రీడలు, గేమ్‌లు లేదా ఇతర ఫలితాలపై పందెం కాసేందుకు వీలు కల్పిస్తాయి. ఇవి రెండు రకాలుగా ఉంటాయి: స్కిల్ ఆధారిత (ఉదా: ఫాంటసీ స్పోర్ట్స్) మరియు లక్ ఆధారిత (ఉదా: క్యాసినో గేమ్స్), అయితే, కొన్ని యాప్స్ చట్టవిరుద్ధంగా నడుస్తాయి.


2. లిలిబెట్టింగ్ యాప్స్ ఎవరు తయారు చేస్తున్నారు? ఎందుకు చేస్తున్నారు..?
ఈ యాప్స్‌ను సాధారణంగా టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు లేదా కొన్ని సందర్భాల్లో సైబర్ నేరస్థులు తయారు చేస్తారు. వీరు ఎక్కువగా లాభం సంపాదించడం కోసం, వినియోగదారుల వ్యసనాన్ని ఆసరాగా చేసుకుంటారు. డబ్బు సంపాదనే ప్రధాన ఉద్దేశ్యం అయినప్పటికీ, కొందరు డేటా దొంగతనం లేదా మనీ లాండరింగ్ కోసం కూడా వీటిని ఉపయోగిస్తారు.

3. లిలిబెట్టింగ్ యాప్స్ వల్ల ఎలా డబ్బు సంపాదిస్తారు? రహస్యం ఏంటి?
బెట్టింగ్ యాప్స్ డబ్బును కమీషన్ రూపంలో, యూజర్లు పోటీల్లో పాల్గొనడానికి చెల్లించే ఫీజుల ద్వారా, లేదా పందెంలో ఓడిన వారి డబ్బును సేకరించడం ద్వారా సంపాదిస్తాయి. రహస్యం ఏంటంటే, ఈ యాప్స్ అల్గారిథమ్‌లు ఎక్కువ మంది ఓడిపోయేలా రూపొందించబడతాయి, గెలిచే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.

4. ఎవర్ని టార్గెట్ చేస్తారు?
ఎక్కువగా యువత (18–35 ఏళ్ల వారు), నిరుద్యోగులు, త్వరగా డబ్బు సంపాదించాలనుకునే వారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వంటి ఆర్థిక స్థిరత్వం ఉన్నా ఆశపడే వారిని టార్గెట్ చేస్తారు. వీరు సులభంగా ఆకర్షితులవుతారని తెలుసు కాబట్టి.

5. నిజంగా డబ్బు వస్తుందా? కొంతమంది గెలిచామని చెప్పడం నిజమేనా?
కొంతమంది ప్రారంభంలో చిన్న మొత్తాలు గెలుస్తారు, ఇది నిజమే. కానీ ఇది ఒక ఎత్తుగడువినియోగదారులను ఆకర్షించి, మరింత డబ్బు పెట్టేలా చేయడానికి. చాలా సందర్భాల్లో దీర్ఘకాలంలో ఓడిపోతారు.

6. డబ్బు ఎప్పుడు పోగొట్టుకుంటారు? ఎలాంటి మోసం జరుగుతుంది?
డబ్బు గెలిచిన తర్వాత విత్‌డ్రా చేసే సమయంలో లేదా మరింత పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేసినప్పుడు పోగొట్టుకుంటారు. మోసాలు: ఖాతాలు బ్లాక్ చేయడం, విత్‌డ్రాకు అదనపు ఫీజులు




వసూలు చేయడం, లేదా యాప్‌ను అకస్మాత్తుగా మూసివేయడం.

7. ఎన్ని ఉన్నాయి? ఫోన్‌లోకి ఎలా వస్తాయి? జాగ్రత్తలు ఏమిటి?
ప్రపంచవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉండవచ్చుబీ భారత్‌లో 174 యాప్స్ నిషేధించబడ్డాయి. సోషల్ మీడియా యాడ్స్, ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రమోషన్స్, లేదా అనధికారిక లింక్‌ల ద్వారా వస్తాయి.
జాగ్రత్తలు: అనవసర లింక్‌లు క్లిక్ చేయొద్దు, గూగుల్ ప్లే/యాప్ స్టోర్ వెలుపల యాప్స్ డౌన్‌లోడ్ చేయొద్దు, యాప్ రివ్యూలు చెక్ చేయండి.

8. సైబర్ క్రైమ్‌తో లింక్ ఉందా?
అవును, చాలా బెట్టింగ్ యాప్స్ సైబర్ క్రైమ్‌తో ముడిపడి ఉంటాయిమనీ లాండరింగ్, డేటా దొంగతనం, ఫిషింగ్ వంటివి దీనిలో భాగం.

9. ఆన్‌లైన్ గేమ్స్ కూడా బెట్టింగ్ యాప్స్‌లానేనా?
కొన్ని గేమ్స్ నిజమైనవి కావచ్చు, కానీ బెట్టింగ్ యాప్స్ తయారీదారులు గేమ్‌ల రూపంలో వీటిని మార్కెట్ చేస్తారు. డబ్బు పెట్టమని అడిగితే అది బెట్టింగ్ యాప్‌గా గుర్తించాలి.

10. ఇన్‌ఫ్లుయెన్సర్స్ ఎందుకు ప్రమోట్ చేస్తారు? ఎంత సంపాదిస్తారు?
డబ్బు కోసం ప్రమోట్ చేస్తారు. ఒక్కో ప్రమోషన్‌కు లక్షల్లో సంపాదిస్తారు, ఒప్పందం బట్టి మారుతుంది.

11. తెలిసి కూడా చేస్తారా? ఇన్వెస్ట్ చేస్తారా?
చాలా మందికి పరిణామాలు తెలుసు, కానీ లాభం కోసం చేస్తారు. వీళ్లు సాధారణంగా ఇన్వెస్ట్ చేయరు, కేవలం ప్రమోషన్‌కే పరిమితం.

12. యువత ఎందుకు ఆకర్షితులవుతున్నారు? అవేర్‌నెస్ ఎలా కల్పించాలి?
త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశ వల్ల. లిఅవేర్‌నెస్:లి విద్యా సంస్థల్లో సెమినార్లు, సోషల్ మీడియాలో నష్టాల గురించి వీడియోలు, కుటుంబ సభ్యుల ద్వారా చర్చలు.

13. ప్రమోట్ చేసేవారికి ఏం చెప్పాలి?
"మీ లాభం కోసం ఇతరుల జీవితాలతో ఆడుకోవద్దు. సమాజానికి హాని చేసే ఈ పని మానండి."

14. కేసులు నమోదయ్యాయా? శిక్షలు ఏమిటి?
అవును, హైదరాబాద్‌లో 11 మందిపై కేసులు నమోదయ్యాయి. రెండు సంవత్సరాల జైలు శిక్ష, 10,000 రూపాయల జరిమానా ఉండవచ్చు.

15. తయారీదారులను పట్టుకోవచ్చా?
పట్టుకోవడం కష్టం కానీ సాధ్యం. సైబర్ క్రైమ్ పోలీసులు ఫోకస్ చేస్తున్నారు, కానీ వీరు విదేశాల నుండి ఆపరేట్ చేయడం సవాలుగా ఉంది.

16. తయారీదారులను శిక్షిస్తే బెటర్ కదా?
అవును, మూలాన్ని నాశనం చేస్తే సమస్య తగ్గుతుంది. కానీ గ్లోబల్ నెట్‌వర్క్ వల్ల ఇది సంక్లిష్టం.

17. ప్రముఖులు ఎందుకు ప్రమోట్ చేస్తారు?
అదనపు ఆదాయం కోసం, లేదా సులభంగా డబ్బు వస్తుందనే ఆలోచనతో.

18. డబ్బు కోసం ప్రజల చావులకు కారణం కావడం ఎలా చూస్తారు?
ఇది నైతికంగా తప్పు, సమాజానికి హానికరం. ఇలాంటి చర్యలు ఖండనీయం.

19. యువతకు సలహా ఏమిటి?
"సులభంగా డబ్బు రాదు. కష్టపడి సంపాదించండి, మోసాలకు దూరంగా ఉండండి."

20. డబ్బు తిరిగి పొందే అవకాశం ఉందా?
చాలా అరుదు, ఎందుకంటే ఈ యాప్స్ చట్టవిరుద్ధంగా నడుస్తాయి. సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు.

21. మోసాలకు ప్రధాన కారణాలు ఏమిటి?
అవగాహన లేమి, ఆర్థిక ఒత్తిడి, సాంకేతికత దుర్వినియోగం, నియంత్రణ లోపం.

22. జాగ్రత్తలు ఎలా తీసుకోవాలి?
- ఆన్‌లైన్ ఆఫర్లను నమ్మొద్దు.
- యాప్ లేదా వెబ్‌సైట్ విశ్వసనీయత చెక్ చేయండి.
- డబ్బు పెట్టే ముందు రిస్క్ అర్థం చేసుకోండి.
- అనుమానం వస్తే పోలీసులను సంప్రదించండి. పోలీసులు నీలగిరి వార్తకు తెలిపారు.

## సాహితీ సేవ మూర్తి పురస్కార అవార్డు పొందిన వనం చంద్రమౌళి

**అక్షర కళాభారతి సాహిత్య సంస్కృతిక సంస్థ తెలుగు సంవత్సర అవార్డు పురస్కారం**

**చంద్రమౌళి సాహిత్య సేవలను గుర్తించిన అక్షర కళాభారతి సాహిత్య సంస్కృతిక సంస్థ**

**సాహితీ సంస్కృతి సమాఖ్య ఏర్పాటు చేసి 40 ఏళ్లు**

**33 పుస్తకాల ఆవిష్కరణ లో అనేక కవి సమ్మేళనాలు సాహితీ గోస్టులు**

**శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు కవులు**

**అభినందించి శాలువాతో సత్కరించిన**

**డాక్టర్ బండారు సుజాత శేఖర్,గట్టు రవి**





**దేవరకొండ నీలగిరి వార్త**
విశ్వా వసు నామ సంవత్సర ఉగాది సంబరాల సందర్భంలో ప్రముఖ సాహితీ సంస్థ అక్షర కళాభారతి చౌటుప్పల్ వారు ప్రముఖ సాహితీ సేవా తత్పరులు వనం చంద్రమౌళి ని అక్షర కళాభారతి సాహితీసేవ పురస్కారం ఇస్తూ శాలువా, సన్మాన పత్రము నగదు నగదు పురస్కారంతో ఘనంగా శనివారం సత్కరించారు. అక్షర కళాభారతి గొప్ప సాహితీ సేవలు ,ఆధ్యాత్మిక సేవలు చేస్తూ ఎన్నో రంగాలలో అందరిని ముందుకు తీసుకు వెళుతుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ళ విఠలాచార్య అక్షర కళాభారతి వ్యవస్థాపకులు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వనం చంద్రమౌళి మాట్లాడుతూ దేవరకొండలో 40 సంవత్సరాలుగా సాహితీ సంస్కృతిక సమైక్యను ఏర్పాటు చేసి 40 సంవత్సరాల సేవలో 33 పుస్తకాలు ఆవిష్కరించి కవితా సమ్మేళనాలు సాహితీ గోస్టులు నిర్వహించి ఎంతోమంది కవులను ప్రోత్సహించి సాహిత్యాన్ని అభివృద్ధి పరిచిన సమాఖ్య కార్యదర్శి వనం చంద్రమౌళి వెన్నెలకు ఈ అవార్డును బహుకరించబడిందని తెలిపారు . అక్షర కళాభారతి అధ్యక్షులు మోటే సత్తయ్య, బడుగు శ్రీరాములు , గట్టు రవి ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా బాసర ట్రిబుల్ ఐటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై వనం చంద్రమౌళి ని ఇతర సాహిత్య ప్రముఖులను అభినందించారు .సాంస్కృత సాహితీ సమాఖ్య దేవరకొండ ద్వారా ఎన్నో సాహితీ కార్యక్రమాలు నిర్వహించడం అందరికీ తెలిసిన విషయమే .ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన సమాఖ్య ప్రధాన కార్యదర్శి వనం చంద్రమౌళి కి ఈ సత్కారం లభించడం సంతోషదాయకమని సాంస్కృతిక సాహితి సమాఖ్య, దేవరకొండ అధ్యక్షులు వి వి . రామారావు సంయుక్త కార్యదర్శి డాక్టర్ బండారు సుజాత శేఖర్, గట్టు రవి, ప్రముఖులు వనం చంద్రమౌళి ని అభినందించారు.

## అరవింద పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య కేక్ కట్ చేసి ఉగాది వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి అందించి శ్రీ విశ్వావసు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ.. యుగ అంటే యుగం, ఆది అంటే ప్రారంభం అంటే కొత్త యుగం ప్రారంభం అని అర్థం. చైత్రమాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. అంటే కాల గణాన్ని, గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్షాధికులను బ్రహ్మదేవుడు సృష్టించాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుండే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు. అలాగే తెలుగు వారు నూతన సంవత్సరంలో జరుపుకునే మొదటి పండుగ. ఈ పండుగ ప్రత్యేకత ఉగాది పచ్చడి, ఇది షడ్రుచుల సమ్మేళనం, మరే ఇతర ప్రాంతాల్లో లేని ఉగాది పచ్చడి తెలుగు వారికే సొంతం. అందుకే ఉగాది పచ్చడి తిని కొత్త పనులు



ప్రారంభిస్తారు. షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. బెల్లం ఆనందానికి ప్రతీక, ఉప్పు రుచికి సంకేతం, వేప పువ్వు బాధలను తెలుపుతుంది, చింతపండు నేర్పుగా ఉండడం, మామిడి కొత్త సవాళ్లను ఎదుర్కోవడం, కారం సహనం కోల్పోయేటట్లు చేస్తుందని, ఈ పండుగ నాడు వీటన్నిటిని సమపాళ్లలో స్వీకరించి జీవితంలో వచ్చే కష్టసుఖాలను కూడా సమానంగా స్వీకరించాలన్న సందేశాన్ని అందించడమే ఈ ఉగాది పచ్చడి ప్రత్యేకత అని తెలిపారు. ఈ పండుగను తెలుగు వారే కాకుండా మరాఠీలు గుడి పద్వా, తమిళులు పుత్తాండు, మలయాళీలు విశు, సిక్కులు వైశాఖీ, బెంగాలీలు పోయ్, బైపాస్ అనే పేర్లతో జరుపుకుంటారని, మన తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగల గురించి బాల్యం నుండే తెలియ చేయాలనే ఉద్దేశంతో ఈ రోజు పాఠశాలలో ఉగాది వేడుకలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ లకు సన్మానం



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 29:
ఉమ్మడి మెదక్ జిల్లాలోని తూప్రాన్,మనోహరాబాద్ మండల బిజెపి నాయకులు మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ కు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్,తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు జానకిరామ్,సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ తూప్రాన్ మున్సిపల్ మాజీ అధ్యక్షులు మహేష్ గౌడ్,బిజెపి నాయకులు మహేందర్ గౌడ్, గిరి,రాజు,తాటి విటల్, సాయిబాబా గౌడ్,రమేష్ గౌడ్, నరసింహారెడ్డి,సిద్ధిరాములు యాదవ్,వెంకట్,కార్తీక్ మెదక్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్,శరత్,మధు,బద్రి, గట్టు,అమర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ప్రజలకు, ఉగాది,ముస్లిం సోదరులకు, రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### జిల్లా యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 29:
మెదక్ జిల్లా యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్ మెదక్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ,ముస్లిం సోదరులకు పవిత్ర మాసమైన రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉగాది, రంజాన్ పండుగలను కుల మత విభేదాలు లేకుండా జిల్లా ప్రజలందరూ పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో పండుగలను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్ ఆకాంక్షించారు.

# బిజెపి నాయకులపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: మార్చి 29:
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండల%శీ%,రెడ్డి ఖానాపూర్ గ్రామంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామ అభివృద్ధి కోసం చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలని చూసి ఓర్వలేక కొంతమంది నాయకులు బిజెపి కార్యకర్తలపై దాడి చేయగా బిజెపి కార్యకర్తలకు చాలా గాయాలు అయ్యాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదికాకుండా మళ్లీ దౌర్జన్యంగా బిజెపి కార్యకర్తలపైనే కొంతమంది నాయకుల ప్రోత్బలంతో వారిపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని అన్నారు.ఈ విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు శుక్రవారం రోజు సంగారెడ్డి లోని జైలుకు వెళ్లి అక్కడ దాడికి గురైన కార్యకర్తలను చూసి వారికి మనో ధైర్యాన్ని చెప్పి ఈ కుట్రపూరిత రాజకీయాలు చేసిన వారిపైన, దాడి చేసిన వారిపైన వెంటనే కఠిన శిక్ష పడేలా చేయాలని అమాయకులైనటువంటి బిజెపి కార్యకర్తలకు వెంటనే నిర్దోషులుగా గుర్తించాలని పోలీస్ అధికారులతో మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ హత్నూర మండల%శీ% బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీ 43వఆవిర్భావ దినోత్సవవేడుకలు



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:మార్చి 29
మునగాల:మండలకేంద్రంలో తెలుగుదేశం పార్టీకార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగాజరిగింది ఈకార్యక్రమానికి చేసినకార్యకర్తలునాయకులు ఆవిర్భావ దినోత్సవం గురించి పార్టీ వ్యవస్థాపక స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి గురించి అలాగే పార్టీ కోసం పనిచేసి ప్రాణాలర్పించిన అమరులైన పార్టీ కార్యకర్తల గురించి వారి సేవల గురించి మరణం చేసుకొని పార్టీకి పునరంకితమవుతామని పార్టీకి పూర్వయోగం తెచ్చేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞచేశారు.పార్టీ పతాక ఆవిష్కరించి మిఠాయిల పంపిణీ చేశారు,ఈకార్యక్రమానికి మండలపార్టీ మాజీఅధ్యక్షుడు నాదెండ్ల గోపాలరావు,జిల్లాపార్టీ నాయకులు గాడిపర్తి మోహన్రావు, చలసాని మాధవరావు, తెలుగు యువత రాష్ట్రనాయకుడు జంగిల్ గోపి,మునగాల గ్రామశాఖమాజీ అధ్యక్షుడు మామిడి గురునాథం, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ సైదా, శ్రీను, గోపి,తదితరులు పాల్గొన్నారు.

# పేషెంట్లకు మెరుగైన చికిత్సలు అందించడంలో రాష్ట్రంలోనే మెదక్ జిల్లా ఆదర్శం

### నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి,కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాత్రిపూట ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 29:
మెదక్ జిల్లాలో వైద్య ఆరోగ్య దవాఖానలో వైద్యులకు ఉచిత సేవలు అందుతున్నా యా లేదా అని 24 గంటలు మెరుగు పరిచేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం నాడు రాత్రి తెల్లవారుజామున 1 గంట నుండి 3 గంటల వరకు నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి,కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ,పటిష్ట చర్యలు తీసుకుంటున్నా మన్నారు.ఏరియా ఆసుపత్రి లోని ఆత్యావసర చికిత్స విభాగం ఇన్ పేషంట్ వార్డ్,ఔషధాలను నిలువ ఉంచిన మందులు,స్టోర్ తదితర విభాగాలను పరిశీలించడం జరిగిందని మెదక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు రాత్రి వేళలో కూడా ఆదర్శంగా ఉందని వైద్యాధికారులు సిబ్బంది అందరూ అందు బాటులో ఉంటూ విధులను క్రమశిక్షణగా నిర్వహిస్తున్నారని చెప్పారు.సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి,అలాగే రోగులతో మాట్లాడి వారికి రాత్రి వేళలో అందుతున్న సదుపాయాలు వారి ఆరోగ్యం గురించి ఆరా తీసినట్లు వివరించారు.జిల్లా కలెక్టర్ నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో రాత్రి పుట అందుబాటులో ఉన్న వైద్యులు,చేసిన వైద్య సేవలను పరిశీలిస్తుండగా సుమారు ఉదయం 2:00 గంటల సమయంలో 108 వాహనంలో ఆవంచ గ్రామానికి చెందిన మహిళా పురిటి నొప్పులతో రావడం జరిగిందని,అట్టి మహిళకు ఆసుపత్రి వైద్య సిబ్బంది తక్షణమే స్పందించి సాదారణ కాన్పు చేసి తల్లి బిడ్డలను సురక్షితంగా వుంచడం హర్షణీయమని కొనియాడారు. అదే విదంగా అందాజ సుమారు ఉదయం 3 గంటల ప్రాంతంలో కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా ఆసమయంలో కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం చూసి హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోనే మెదక్ జిల్లా వైద్య సేవలలో మొదటి స్థానంలో నిలబెట్టడానికి వైద్యశాఖలోని అన్నీ విభాగాలు కృషి చేస్తున్నాయని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు ఉగాది,రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 29:
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు తెలుగు సంవత్సరాది ఉగాది,రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసినా రు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో తీపి,చేదు షడ్రుచులు కలగలిపి ఆస్వాదిస్తూ శాంతి సౌభాగ్యా లతో సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగ, ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ పండగలు ఏకకాలంలో వస్తున్నందున కులమతాలు వేరైనా మొదటిగా మనమందరం భారతీయులమన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు.వివిధ మతాలకు చెందిన పండగలు ఏకకాలంలో వస్తున్నాయని, ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుం దన్నారు.ఎలాంటి గొడవలకు తావులేకుండా,కుల–మతాలకు అతీతంగా శాంతి యుత వాతావర ణంలో పండుగలను జరు పుకోవాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సూచిం చారు. సంఘ విద్రోహ శక్తులు ఎవరైనా మత విద్వే షాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన,సామాజిక మాధ్యమాలలో పోస్టులు చేసినా వారిపైన చట్ట పరంగా కఠిన చర్యలుం టాయన్నారు. ప్రజలకు పూర్తి భరోసా భద్రత కల్పిస్తామని, పండుగల సందర్భంగా ఇతర మతస్తులను గౌరవిస్తూ పండగలు జరుపుకోవాలని, జిల్లా ప్రజలు ఐక్యతను చాటాలని,అలాగే పండగ సందర్భంగా కట్టుదిట్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొంపెల్లి లింగయ్య

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని కలిసిన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

### అబినందించి సన్మానించిన మాజీ మంత్రి జగదిష్ డ్డి



నీలగిరి వార్త, సూర్యాపేట:–
సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొంపెల్లి లింగయ్య 25 ఓట్ల మేజార్టీతో గెలుపొందారు. అధ్యక్ష పదవి పోటీలో ఉన్న కొంపెల్లి లింగయ్యకు 95ఓట్లు రాగా తన సమీప అభ్యర్థి నూకల సుదర్శన్ రెడ్డికి 70ఓట్లు రావడంతో కొంపెల్లి లింగయ్య 25 ఓట్ల మేజార్టీతో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గెలుపొందారు. అలాగే ఉపాధ్యక్షులుగా గుంటూరు మధు, ప్రధాన కార్యదర్శిగా సుంకరబోయిన రాజు , జాయింట్ కార్యదర్శిగా దావుల చిన్న వీరప్రసాద్, కోశాధికారిగా ఎం.డి. లతీఫ్, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా ధరావత్ వీరేష్ కుమార్ గెలుపొందగా గ్రంథాలయ కార్యదర్శిగా రాచకొండ యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జటంగి శ్రీనాధ్, , కాసం సరిత, మంచినీళ్ల లక్ష్మణ్, కుంచం చంద్రకాంత్, అనంతుల సందీప్ కుమార్ లు గెలుపొందగా వీరి గెలుపును ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ అధికారికంగా ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గం రంగులు చల్లుకొని ఆనందం వ్యక్తం చేస్తూ కోర్టు నుంచి భారీ ర్యాలీగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయానికి చేరుకొని మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని కలిసి ఆనందం వ్యక్తం చేశారు. దీంతో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ గెలుపులో కీలక పాత్ర పోషించిన సీనియర్ న్యాయవాదులు , గొండ్రాల అశోక్, నల్లగుంట్ల అయోధ్య, తలమల్ల హసేన్, నాతి సవిందర్, డపుకు మల్లయ్య, మీలా రమేష్, కాకి రాంరెడ్డిలను అభినందించారు. నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ కమిటీ సభ్యులను ప్రతి ఒక్కరిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చిప్పలపల్లి చిరంజీవి, మీసాల శ్రీను, మోదుగు వెంకట్ రెడ్డి, జిలకర చంద్రమౌళి, డప్పుకు వంశీ, ఊట్కూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీల అత్యాశ... ఒక్కో సిలిండర్ పై వసూలు చేస్తున్న ఏజెన్సీలు

### గ్యాస్ సిలిండర్ ధర రూ.875

### గ్యాస్ ఏజెన్సీలు ఏజెంట్ల ధర రూ. అక్షరాల వేయి



మునగాల ప్రతినిధి (పాతకోట్లనాగరాజు) నీలగిరివార్త:
మునగాల:వంటగ్యాస్ సరఫరా ఏమో కానీ దారుణమైన దోపిడీ కొనసాగుతున్నది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరలను పెంచి వాతలు పెడుతున్నది. మరోవైపు కోదాడ నియోజకవర్గం గ్యాస్ ఏజెన్సీలు సైతం వినియోగదారులను దోచుకుంటున్నారు.హోం డిలవరి పేరిట ఒక్కో సిలిండర్ పై రూ.125 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు. వాస్తవానికి నిర్జిత దూరం వరకు ఉచితంగానే సిలిండర్ సరఫరా చెయ్యాలి. వినియోగదారులు చెల్లించే బిల్లులోనే ఇందుకు సంబంధించిన చార్జీలు కూడా కలిపి ఉంటాయి. కానీ, కోదాడ నియోజకవర్గ గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ప్రజలను ముక్కు పిండి మరి రూ. వేయి వసూళ్లకు పాల్పడుతున్నారు. తరచుగా గ్రామాలలోకి వచ్చే గ్యాస్ సిలిం డర్ ఆటోల ఏజెంట్లు నిరక్షరాశుల దగ్గర మొత్తం పై పది అద నంగా తీసుకుంటారు. వాస్తవానికి నిర్జీత దూరం వరకు ఉచితంగానే సిలిండర్లు సరఫరా చేయాలి. వినియోగదారులు చెల్లించే రూ. 875 చెల్లించే బిల్లు లోనే ఇందుకు సంబం ధించిన చార్జీలు కూడా కలిపి ఉంటాయి. ఇందుకోసం పట్టణా లలో, గ్రామాలలో ఆటోలతో డెలివరీ బాయ్ లను ఉసిగొలుపు తున్నారు. ఎవరైనా ఇదేమని ప్రశ్నిస్తే గ్యాస్ సరపర చేయ కుండా సతాయిస్తున్నారు. మొత్తానికి గ్యాస్ ఏజెన్సీలు బండ భారం పెడుతున్నారు.గ్యాస్ ఏజెన్సీవారి తీరుతో సామాన్యులు చితికి పోతున్నారు. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.

గ్యాస్ ఏజెన్సీల అత్యాశ..

వంటగ్యాస్ సిలిండర్ల సరఫరాలో కొందరు డీలర్లు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అదనపు వసూళ్లతో వినియోగదారులను నిలువు దోపిడి చేస్తున్నారు. పర్యావేక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పట్టణాలలో కిలోమీటర్ దూరం కూడా లేని చోట సిలిండర్ పై రూ. 50 వరకు వసూలు చేస్తున్నారు.

ఇంట్లోకి కూడా తెస్తాలేరు

గ్యాస్ సిలిండర్లను డెలివరీ బాయ్ ఇంట్లో కూడా తీసుకొచ్చి ఇవ్వడం లేదు. బయటనే ఉంచి వెళ్తున్నారు.రూ.1000 తీసుకొని ఇంట్లోకి తెచ్చి చెక్ అప్ చేయకుండానే వెళ్తున్నారు. ఇదేమని అడిగితే ఇష్టం వచ్చినట్లు, నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు.

సారిక పెద్ద రామయ్య గ్రామం: రేపాల

సామాన్యులను వదలడం లేదు.

గ్యాస్ ఏజెన్సీల వారు సామాన్యులను కూడా వదలడం లేదు. డెలివరీ చార్జీలను చేస్తూ నడ్డి విరుస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీల ఆగడాలు ఆపకపోతే సామాన్యులపై మరింత భారం పడే అవకాశం ఉంది ఇకపై సామాన్యులు కట్టెల పొయ్యే నయం అనుకునే పరిస్థితి వచ్చేటట్టు ఉన్నది.

మొగిలిచర్ల సత్యనారాయణ
గ్రామం: రేపాల.

# జిల్లా ప్రజలకు అధికారులకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 29:
మెదక్ జిల్లా ప్రజలకు అధికారులకు నూతన సంవత్సరాది ఉగాది,రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి పండుగలు ఉగాది పండుగ తోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని,అలాగే పవిత్ర మాసమైన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగలను ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో పండుగలను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలందరికీ ఆకాంక్షించారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం



నీలగిరి వార్త నారాయణఖేడ్ మార్చ్ 29 :
నారాయణఖేడ్ పట్టణంలో గల కరాస్తుత్తి రోడ్డు లో గల ఎస్ వి ఎస్ ఏజెన్సీ లో తెలుగు దేశం పార్టీ నలపై మూడవ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు శనివారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసినివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సి ఎంనందమూరితారకరామారావుకు భారత రత్న అవార్డును ప్రకటించాలని వారు కోరారు ఈ కార్యకమంలో అర్థం విశ్వనాథ్, ఎస్ మోహన్ రెడ్డి, డాక్టర్ బాలా గౌడ్, అర్థం రమేష్ ,అమృత్ , అభిమానులు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్ స్కావెంజర్ (చీపర్)గా సిర్రా మైసమ్మను కొనసాగిస్తూ తీర్మానం

### అమ్మఆదర్శ పాఠశాలకమిటీ చైర్మన్ పనస విజయ్ రవీన"మూడు నెలల జీతాన్ని అందజేత



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:
మునగాల:మండలపరిధిలోనికలకోవ ప్రైమరీస్కూల్ స్కావెంజర్ (చీపర్) గా చిర్రా మైసమ్మని కొనసాగిస్తూ ఈ రోజు అమ్మ ఆదర్శ పాఠశాలకమిటీ చైర్మన్ పనస రవీన విజయ్ మరియు ప్రైమరి స్కూల్ హెచ్ఎం యాదవెల్లి శ్రీనివాస్, తీర్మానం చేయడం జరిగింది .అలాగే స్కావెంజర్ చిర్రా మైసమ్మకి ముడు నెలల జీతం చైర్మన్ పనస విజయ్ రవీనా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాసరావు, చేతుల మిదిగాఅందజేయడంజరిగింది,ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీప్రధానకార్యదర్శి పనస విజయ్ కుమార్, మరియు కలకోవ గ్రామమాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు,మండల కాంగ్రెస్ పార్టీనాయకులు గన్న నరసింహారావు,దొంగరి అప్పారావు,స్కావెంజర్ మైసమ్మ, మైసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్లకు దూరంగా ఉండాలి: ఎస్ఐ



భిక్కనూర్ మార్చి 29 (నీలగిరి వార్త)
యువత ఆన్లైన్ బెట్టింగ్ జోలికి వెళ్ళి నష్టపోయి చివరకు దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని భిక్కనూర్ ఎస్ఐ ఆంజనేయులు, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్లు జరుగుతున్న సందర్భంగా యువత ఆర్థికంగా నష్టపోవద్దని సూచిస్తూ, బెట్టింగ్ గేమ్లను దూరంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఆన్లైన్ మోసాలకు, బెట్టింగ్లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత తమ భవిష్యత్తును సరైన మార్గంలో నిర్మించుకోవాలని, అక్రమ మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## కట్ట మైసమ్మ దేవత ఆశీస్సులు అందరి పై ఉండాలి

**- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్**






తాండూరు /నీలగిరి వార్త ప్రతినిధి :
కట్ట మైసమ్మ దేవత ఆశీషులు అందరి పై ఉండాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ అన్నారు. అమావాస్య దినాన్ని పురస్కరించుకొని తాండూరు పట్టణంలో ఆదర్శనగర్ పాతకుంటలో వెలిసిన శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అలంపల్లి ప్రకాష్ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదర్శనగర్ కట్ట మైసమ్మ దేవాలయంలో 29వ అమావాస్య రోజున అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ వినాయక సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ ఎండి డాక్టర్ చందు నాయక్ బృందానికి ఘనంగా సన్మానించారు.

అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ మాట్లాడుతూ పాత కుంట ఆదర్శనగర్ వెలిసిన కట్ట మైసమ్మ తల్లి చాలా మహిమగల తల్లి అమ్మవారిని దర్శనం చేసుకుని ఆ దేవత సంకల్పం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లంపల్లి ప్రకాష్ దంపతులు, బి.ఆర్ ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ శోభారాణి, సీనియర్ నాయకులు సంజీవరావు, సుభాష్ కుమ్మరి నర్సిములు, వేణు, సుధాకర్, నాగప్ప, శ్యాం ప్రసాద్, రాములు, జే సుధాకర్, మహిళలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



కూకట్ పల్లి మార్చి 29 నీలగిరి వార్త
ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ,మహాత్మా గాంధీ మరియు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,కొంపల్లి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ అధ్యక్షతన కొంపల్లి మల్టీపర్పస్ హాల్ లో మరియు 131 డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ 132 డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ అధ్యక్షతన టి.ఎన్.ర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో,ముఖ్య అతిధులుగా పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మరియు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ మరియు సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పి ఏ సి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త
శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు,కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయభిలాషులకు, పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర (తెలుగు) ఉగాది పర్వదిన శుభాకాంక్షలు పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉగాది పర్వదినం న ప్రజలు అందరూ సుఖ శాంతుల తో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం భవితల పంచాంగ శ్రవణం వసంత కోయిల గానంతోపాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది. ఈ నూతన తెలుగు సంవత్సరంలో మీ యొక్క జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ విశ్వావసు సంవత్సర 2025-26 తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేయడం జరిగినది.

## రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉగాది పండగ శుభాకాంక్షలు



కూకట్ పల్లి మార్చి 29 నీలగిరి వార్త
తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసునామ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.మామిడి తోరణాలు, పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.రేషన్ కార్డున్న ప్రతీ తెలంగాణ బిడ్డకు సన్న బియ్యం అందించే సంక్షేమ కార్యక్రమం, ఉగాది పండగ సందర్భంగా రేపు సూర్యాపేటలో ప్రారంభించుకోబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ అమలు చేస్తూ.. పరిశ్రమల స్థాపన, ఉద్యోగ నియామకాలు, చక్కటి రహదారుల నిర్మాణంతో ప్రగతి దిశగా పరుగులుపెడుతున్న తెలంగాణ రాష్ట్రం. ఈ నూతన సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి బాట పట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరుకున్నారు.జీవితం.. తీపి, కారం, ఉప్పు, పులుపు, వగరు, చేదు వంటి షడ్రుచుల సమ్మేళనమని సందేశాన్నిచ్చే ఉగాది పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## దేశాభివృద్ధికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎంతో అవసరం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త
వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ బాల్దా అశోక్ సమక్షంలో పట్టాభిరాం ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్, వీడియో కాలనీ, జె.పి నగర్ , దోవా కాలనీల సంక్షేమ సంఘ అధ్యక్షులు , సభ్యులతో నిర్వహించిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోసం బీజేపీ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, 1984 లోనే కోరిందని మెజారిటీ లేకపోవడం వలన కాలేదని, జమిలి ఎన్నికల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఎన్నికల ఖర్చు తగ్గింపు,ప్రభుత్వ పాలసీల అమలుకు అంతరాయం ఉండదని, ఎన్నో పెట్టుబడులను తెచ్చుకోవచ్చని అన్నారు, స్వీడన్, దక్షిణాఫ్రికా,%ఖూా% మిగతా దేశాలలో కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారని గుర్తు చేసారు, 2024 లోక్సభ ఎన్నికల అంచనా వ్యయం : ₹1.35 లక్ష కోట్లని, జమిలి ఎన్నికల వల్ల ₹4.5 లక్ష కోట్లు మిగులుతాయి, (%+ఖూా%లో 1.5%) శాతం అని పేర్కొన్నారు, మొదటి దశలో లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కలిపి నిర్వహించి తర్వాత 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు, దీనికోసం ఆర్టికల్ 82%ూా%, 83, 172, 327 రాజ్యాంగ సవరణలు అవసరమన్నారు, దీని వలన విభిన్న పార్టీల ప్రాధాన్యత తగ్గిపోతుందనే విమర్శలు ఉన్నాయి కానీ స్థానిక పార్టీల ప్రాముఖ్యత ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు, అన్ని అనుకులంగా జరిగితే 2029 నాటికి అమలు చేస్తే, 2034 నాటికి పూర్తి స్థాయిలో అమలు అవ్వడానికి అవకాశం ఉందన్నారు, ప్రపంచపటంలో మన దేశాన్ని అత్యంత క్రియాశీలక, శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటమే మోదీ ధ్యేయమని ,ఇప్పటికే దేశం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని , ఇక ముందు కూడా ఏంచేసినా దేశాభివృద్ధి కోసమేనన్నారు,ప్రతి కాలనీ,బస్తీ లలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్ , మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు మనోహర్ , మాణిక్ రావు, వెంకటస్వామి రెడ్డి, గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, , ప్రభాకర్ రావు, విజయేందర్, పాపయ్య, మహేష్,వివిధ కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు బాబు, వేంకటేశ్వర రావు, అజయ్ కుమార్, పుల్లారావు, సంజయ్ కుమార్,అంకమ్మ చౌదరి, మొదలగువారు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లింలకు రవీందర్ యాదవ్ తోఫా

**శేరిలింగంపల్లిలోని స్థానికులకు నిత్యావసర సరుకులు అందజేత**
**కేటీఆర్ పిలుపు మేరకు ముస్లింలకు గిఫ్ట్ ఏ స్మైల్ తో కూడిన బ్యాగ్‌లు**
**పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్ ను నిషేధిద్దాం అని పిలుపు**
**కేసీఆర్ పాలనలోనే ముస్లింలకు అభివృద్ధి ఫలాలు**
**సీఎం రేవంత్ తీరుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**
**ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తోఫాను అందజేశారు. శేరిలింగంపల్లిలోని స్థానిక ముస్లింలకు నిత్యావసర సరుకులను అందించిన రవీందర్ యాదవ్.. వారికి రంజాన్ శుభాకాంక్షలను తెలిపారు. భారాస వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ తో ముద్రించిన బ్యాగ్ తో పాటుగా నిత్యావసర సరుకులను అందజేసినట్లుగా వెల్లడించారు. కేటీఆర్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. మనకు తోచిన విధంగా సహాయం చేద్దామని కోరారు. బ్యాగ్ లపై ప్లాస్టిక్ ను నిషేదిద్దాం అని పిలుపుతో పర్యావరణాన్ని కాపాడేందుక అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని వెల్లడించారు. భారాస పాలనలో ముస్లింలకు అండగా నిలిచారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్నారని చెప్పారు. కేసీఆర్ పాలనలో మైనార్టీలకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని విమర్శించారు. ముస్లింలే కాదు సబ్బండ వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. షాదీ ముబారక్ తో పేద ముస్లింల వివాహానికి పెద్దన్నలా కేసీఆర్ అండగా నిలిచారని గుర్తు చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా భారాసనే అధికారంలోకి రాబోతుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## బచ్ ఫన్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలు





దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని బచ్ ఫన్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో శనివారం పాఠశాలలో ముందస్తు ఉగాదిని పురస్కరించుకొని అత్యంత వైభవంగా ఉగాది సంబరాలను సంబరాలు అంటే విధంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య ,ప్రిన్సిపాల్ బండారు నిశ్చల మాట్లాడుతూ ఉగాది పర్వదినాన విశిష్టత గొప్పతనాన్ని ఉగాది పచ్చడి దాని రుచులు ఏ విధంగా రకరకాలుగా ఉన్నాయో మానవ జీవితంలో కూడా ఆటుపోట్లు సుఖదుఃఖాలు వస్తాయని వాటిని మనం విజ్ఞతతో తెలివితో అధిగమిస్తూ ముందుకు సాగాలని అప్పుడే అనుకున్నవి సాధిస్తారని విద్యార్థులకు తెలిపారు. ఈ పండగ ప్రతి సంవత్సరం మొదటగా ప్రారంభమవుతుందని రుతువులు కాలాలు మార్పులు ఇక్కడినుండే ప్రారంభమవుతాయని వివరించడం జరిగింది. సాంప్రదాయాలకు సంస్కృతికి తెలుగు పండగలే నిదర్శనంగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి పండగలో ఒక గొప్ప సంస్కృతి అర్థం సనాతన ధర్మం ఉన్నాయని ప్రకృతితో మొదలయ్యేటువంటి ఈ ఉగాది ఎన్నో ఆరంభాలకు శుభాలకు మూలమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారు నిశ్చల , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులందరూ కూడా పండుగ విశిష్టతను తెలుసుకొని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బచ్ ఫన్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో ఇఫ్తార్ విందు




దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని బచ్ ఫన్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో శనివారం పాఠశాలలో ముందస్తు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య ,ప్రిన్సిపాల్ బండారు నిశ్చల మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యం మన దేశ ప్రజలందరూ కూడా కుల మతాలకు అతీతంగా ప్రతి మతం వారు ఇంకొక మతం వారితో ఆత్మీయంగా ఉంటూ ఇతర మత విశ్వాసాలను ఆచారాలను సాంప్రదాయాలను గౌరవిస్తున్నారు . మా పాఠశాలలో కూడా విద్యార్థులలో లౌకిక భావాలను పెంపొందించడం కోసం స్థానిక బచ్ ఫన్ అక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ లో మతసామరస్యానికి ప్రతికగా పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం పాఠశాలలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లుగా మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య , ప్రిన్సిపాల్ బండారు నిచ్చల తెలిపారు . ఈ సందర్భంగా ప్రార్థన చేసిన విద్యార్థులు ఈ సంవత్సరం పదవ తరగతి మొదటి బ్యాచ్ విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని స్టేట్ ర్యాంకు తెచ్చుకోవాలని ప్రార్థనలు చేశారు. ఇటువంటి పండగల ప్రాముఖ్యతలు విశిష్టతల గురించి విద్యార్థులకు తెలియజేస్తామని వారిలో మంచి మానవత్వం విలువలను పెంపొందించమని వారు తెలిపారు.




## స్వర డాక్టర్ కొండలరావుకి ఘన సత్కారం



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త
ఎవర్ గ్రీన్ దాండియా డాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం త్యాగరాయ గాన సభలో గ్రూప్ కమిటీ సభ్యులు సమావేశం జరిగింది అందులో భాగంగా ముఖ్య అతిథులుగా ఎంబిజి తిలక్ మూవీ ఆర్టిస్ట్ జ్వాల చక్రవర్తి ఈలపాట ఈశ్వర్ బి శ్రీనివాస్ బిజెపి మహిళ మండల అధ్యక్షులు పుట్ట విజయ బోరా శ్రీనివాస్ గౌడ్ స్వర జయలక్ష్మి పాల్గొన్నారు సమస్త అధ్యక్షులు టి రామకృష్ణ ఆధ్వర్యంలో దాండియా డాన్స్ భరతనాట్యం కళాకారులను గుర్తించి ఐడి కార్డు పంపిణీ చేయడం జరిగింది. రామకృష్ణ మాట్లాడుతూ కొండలరావు అటు కళా రంగంలోనూ ఇటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని కొనియాడారు ఇలాంటి వ్యక్తులు మంచి సమాజం కోసం అహర్నిశలు శ్రమిస్తారని అన్నారు మా సంస్థ తరఫున ఆయనకు సన్మానించుకోవడం కళలను సన్మానించుకున్నట్టే చెప్పారు.

## శ్రీ భక్త అంజనేయ సేవా సమితి వారిచే ఉగాది పంచాంగం విడుదల

**పాల్గొన్న పోచంపల్లి రమణారావు**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ వింజమూరు సుధాకర్ , బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ తొర్రూరు మండల బ్రాహ్మణ సమితి అధ్యక్షులు ఓ లేటి లక్ష్మీనాచార్యులు, పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు కొల్లావజ్జుల రమేష్ శర్మ, వేన్నప మోహన్ శర్మ, వివి శర్మ, అడ్లూరి సోమేశ్వర శర్మ, అలహరి శ్యాంసుందర్ ఆచార్యులు, కాటూరి కృష్ణమాచార్యులు గోవర్ధనం రామాచార్యులు, రేణిగుంట్ల శివశర్మ,, కైంకర్యం క్రాంతికుమార్ ఆచార్యులు, కురికాల శేషు, అన్నా వజ్జుల రాంబాబు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

**లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే పారదర్శకంగా జరగాలి**
**బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే రుణం మంజూరు చేయాలి.. మాదాసి సురేష్**



కూకట్ పల్లి మార్చి 29 నీలగిరి వార్త
ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం గడువు తేదీని పొడిగించాలని దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు మాదాసి సురేష్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ రాజీవ్ వికాసం పథకానికి కావాల్సిన కులము ఆదాయం, నివాసం తదితర సర్టిఫికెట్స్ మీసేవ సర్వర్ డౌన్ వలన మరియు వరుసగా సెలవులు రావడంతో సకాలంలో అందక చాలా మంది నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని కావున ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో అందేలా చూడాలని అన్నారు.గ్రామసభలు, వార్డు సభల ద్వారానే పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే పూర్తి రాయితీతో రుణాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిహెచ్ పిస్ జిల్లా నాయకులు మంద నవీన్, వేల్పుగొండ నర్సింగరావు, డిబీఎఫ్ నాయకులు మోరే ఐలయ్య, కదిరిక మల్లేశం,జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ డిసిసి ప్రెసిడెంట్ మీటింగ్‌లో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-
న్యూఢిల్లీ కాంగ్రెస్ పార్టీ ఇందిరా భవన్‌లో డీసీసీ అధ్యక్షులతో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస్ రావ్ గుప్త.

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలి



దేవరకొండ నీలగిరి వార్త

గిరిజన సామాజిక వర్గానికి చెందిన రెండుసార్లు ఎమ్మెల్యే దేవరకొండ ముద్దుబిడ్డ నేనావత్ బాలునాయక్ కు రాష్ట్ర మంత్రి వర్గంలో గిరిజన కోటాలో క్యాబినెట్ మంత్రి ఇవ్వాలని దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ ఏకుల వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగాఆయన మా ట్లాడుతూ సమర్థవంతమైన నాయకుడు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని కష్టకాలంలో పార్టీని నమ్ముకొని నియోజకవర్గానికి అంకితమై కార్యకర్తల అభ్యున్నతికి కృషిచేసిన నాయకుడు బాలు నాయక్ అని తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రివర్గంలో చోటు కల్పించి గిరిజనులకు సముచిత స్థానం కల్పించాలని ఆయన తెలిపారు.

## శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన తోట రాజ మనోహర్

**రాబోవు వైకుంఠ ఏకాదశి కి ప్రసాద వితరణకు**

**ఒక లక్ష ఒక వెయ్యి 116 దాత**

**తోట వైకుంఠం కుమారుడు రాజ మనోహర్**



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రాబోయే వైకుంఠ ఏకాదశి కి ప్రసాద వితరణ కోసం హైదరాబాద్ వాస్తవ్యులు తోట వైకుంఠం కుమారుడు తోట రాజ మనోహర్ శనివారం దేవాలయాని సందర్శించి 1, లక్ష వెయ్యి 116 రూపాయలు ప్రసాద ధాతగా ప్రకటించారు .ఈ సందర్భంగా ఆయనను దేవాలయ కమిటీ ఘనంగా శాలువాతో సన్మానించారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. దేవరకొండ కు చెందిన వారు కనప్పటికీ ఆ రోజుల్లోనే తోట వైకుంఠం 5 లక్షల రూపాయలు విరాళం అందించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్ , కోశాధికారి శిరం దాసు కృష్ణయ్య, ట్రస్ట్ కమిటీ సభ్యులు సముద్రాల ధనంజయ దేవాలయ ఉపాధ్యక్షులు ఇమ్మడి భద్రయ్య , ట్రస్ట్ సభ్యులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేత


**100 కుటుంబాలకు తోపా పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్**




నీలగిరి వార్త, సూర్యాపేట:-

పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని తోఫా అందజేసిన 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం విద్యానగర్ లో 100 ముస్లిం కుటుంబాలకు తోపా పంపిణీ చేసి వారు మాట్లాడారు. పేద ముస్లిం ఇంట పండుగ వాతావరణ నింపేలా రంజాన్ తోపాను పంపిణీ చేశామని అన్నారు. పేద ముస్లింలకు నిత్యవసర సరుకులు, బట్టలు, బియ్యం అందజేయడం ఒక ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులు అవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన అన్నారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని ఆయన పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి వెంకటేశ్వర్లు, మిరియాల కృష్ణమూర్తి, మీల వంశీ, మిరియాల శివకుమార్,బెజ్జగం పని, మిట్టపల్లి రమేష్, నల్లపాటి రమేష్, మంచాల శ్రీనివాస్, బద్దం రాజిరెడ్డి, తాటిపర్తి మాధవరెడ్డి, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, బద్దం మధుకర్ రెడ్డి, ఉల్లి రామాచారి, కోసుల శ్రీనివాస్, జాకీర్ బాయ్, హబీబ్,లతీఫ్, బాబా, కుక్కడపు బిక్షం, ఇస్మాయిల్, సందీప్, అనిల్, వేణు, కార్తిక్, రసూల్, జావిద్, మేడిగ ఉమా, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



నీలగిరి వార్త /మర్చి 29 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

సమాజమే దేవాలయం ప్రజలేనా దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని 43 సంవత్సరాల క్రితం ఇదే రోజున తెలుగుజాతి యుగ పురుషుడు నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించారు స్థాపించిన 9 నెలలోనే అధికారం చేపట్టి రికార్డు సృష్టించారు దామరచర్ల మండలం పుట్టలగడ్డ తండా, వేములపల్లి మండలం మాడుగుల పల్లి మండలం, నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేములపల్లి పిఎసిఎస్ చైర్మన్ తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు జడరాముల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు అనంతరం స్థానికులు స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**సువెన్ మరియు అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, షూ, బెల్ట్ ల పంపిణీ**








నీలగిరి వార్త, సూర్యాపేట:-

కుడకుడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. కుడకుడ ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు సువెన్ ఫార్మా మరియు అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు ఉదయం జరిగిన నోట్ పుస్తకాలు, పరిక్ష ఫ్యాడ్ ల పంపిణీ కార్యక్రమం లో కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సువెన్ ఫార్మా మరియు అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పరిక్ష ప్యాడ్ లు, షూస్ , టై బెల్ట్ అందజేయడం హర్షణీయమని అన్నారు. స్థానిక కుడకుడ గ్రామంలోని పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. నేడు విద్య, వైద్యం ఖర్చులు పెరిగి మద్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి ఫీజుల సమస్యలు లేకుండా ఉత్తీర్ణత కలిగిన ఉపాధ్యాయులు భోధన అందిస్తున్నారని, కావున పేద మద్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. కుడకుడ ప్రభుత్వ పాఠశాల నందు గ్రౌండ్ మరియు టాయిలెట్ ల నిర్మాణం చేయడానికి మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దృష్టి కి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఇటీవల మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ని కలిసినప్పుడు స్థానిక ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్సీ మరియు ఎంపి నిధులతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట గదిని ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, స్థానిక మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, సునీల్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, సువెన్ ఫార్మా హెచ్ ఆర్ హెడ్ వెంకటరమణ, పిఆర్ వొ సైదులు, అక్షర రాంకుమార్ రెడ్డి, కాళిదాసు, పాఠశాల ఇంఛార్జ్ హెచ్ ఎమ్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సన్నాయిల ఉమామహేశ్వర్ ఎన్నిక

**న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**తన ఎన్నికకు సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు**

**దేవరకొండ న్యాయవాదుల బార్ అసోసియేషన్ కు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తా**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ న్యాయవాదుల బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో సన్నాయిల ఉమా మహేశ్వర్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా శనివారం ఎన్నికైనారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సన్నాయిల ఉమామహేశ్వర మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షులుగా వస్కుల శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ కర్నాటి సురేష్ సహాయ కార్యదర్శిగా మంటిపల్లి యాదయ్య స్పోర్ట్స్ కల్చరల్ చిలువేరు పుష్పలత కోశాధికారిగా సపవట్ శ్రీకాంత్, ఈసీ మెంబెర్స్ గా ఎర్ర కృష్ణ, నాగిళ్ళ జున్నిద్దయ్య, కేతావత్ శంకర్, రామావత్ గణేష్ ఎన్నికైనారు. ఎలక్షన్ ఆఫీసర్గా ఇడం రవి కుమార్ సహాయకులుగా కోరె కిషన్, నామని చంద్రశేఖర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నేమ్మి కంటి గౌరీశంకర్ , గులాం అంజద్ , గాజుల ఆంజనేయులు , రమ శంకర్ , ఇంద్ర వర ప్రసాద్ , కనకదుర్గ , ఇడం రామకృష్ణ , షౌకత్ అలీ , శ్రీనివాసులు , రమేష్ , ముస్తాక్ , జగదీశ్వర్ , రియాజ్ , సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## బిసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బీసీ పోరు గర్జన పోస్టర్ ని ఆవిష్కరించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన తమాషా పద్ధతి ప్రకారం మేము ఎంతో మాకు అంత బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని 50 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తున్న ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని శాసనసభలో బిల్లును పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంటు సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ లో ఏప్రిల్ 2వ తేదీన చలో ఢిల్లీ బిసి పోరుగర్జన సభ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు బీసీల పోరుగర్జన విజయవంతం చేయాలని పోస్టర్ ను ఆవిష్కరించారు. విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసి పంపిన బిల్లును ఈ పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదించాలని తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన హక్కులు మనం సాధించుకోవడానికి బీసీలంతా పెద్ద ఎత్తున చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలివచ్చి బీసీ పోరు గర్జన సభను విజయవంతం చేసుకొని మన హక్కులను మనం సాధించుకోవాలని కోరారు. బీసీలంతా ఏకమై మనకు రావాల్సిన హక్కులను మనం సాధించుకోవడానికి ఢిల్లీకి వెళ్లి బీసీ పోరు గర్జన సభను విజయవంతం చేసుకోవాలని కోరారు. బీసీల రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే భిక్షం కాదు- ఇది బీసీల సామాజిక హక్కు మేమెంతో మాకు అంత వాటా రావాల్సిందే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, బీసీ జిల్లా నాయకులు దాసరి వెంకన్న యాదవ్, యలగందుల సుదర్శన్, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, కోడి లింగయ్య యాదవ్, బత్తుల దశరథ, పున్న వెంకన్న, దోరేపల్లి రవి, యలగందుల వెంకటేశ్వర్లు, శీలం శ్రీనివాస్, జక్కుల రామచంద్ర యాదవ్,బంటు నాగేందర్, గంగాధర జానకి రాములు, తాడూరి శ్రీనివాస్, తండు కృష్ణ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మద్దిరాల నీలగిరి వార్త మార్చి 30

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో శనివారం అంబేద్కర్ చౌరస్తా లో జిల్లా నాయకులు దండెంపెల్లి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా పాల్వాయి బాలయ్య మాట్లాడుతూ 29 -03-1982 తారీకున స్వర్గీయ నటరత్న నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగినది పార్టీని స్థాపించిన 9 నెలలోనే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత నందమూరి తారక రామారావుకు దక్కినది ప్రపంచ స్థాయిలోనే గుర్తింపు పొందిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసి పూర్వ వైభవం తేవడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఆకారపు రమేష్ పాల్వాయి బాలయ్య నియోజకవర్గ నాయకులు పులుసు శేఖర్ నాగారం మండల అధ్యక్షులు మోదీ సత్యనారాయణ లింగయ్య పార్లమెంట్ నాయకులు రాష్ట్ర నాయకులు చంద్రయ్య ఆకుల రమేష్ చిలువేరు ముత్తయ్య నూతనకల్ అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవరకొండ ఆర్టిసి డిపోలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు

**ఉద్యోగులను ఘనంగా సన్మానించిన డిఎం ఉద్యోగులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఇద్దరు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న డిప్యూటీ సూపరింటెండెంట్(ఫైనాన్స్) ఏవీకే. విశ్వనాథం, కండక్టర్ టీ.బాల్ రెడ్డిలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ.. పదవీ విరమణ సహజమని, వారి సేవలను కొనియాడారు. వారి శేష జీవితం నిండు ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఏం.ఎఫ్ వెలుగు కృష్ణయ్య మరియు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక కార్యాలయంలో 30 ,31, తేదీలలో ప్రత్యేక కౌంటర్

**ఆస్తి పన్ను నల్ల బిల్లు చెల్లించడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు**

**ఆస్తి పన్ను నీటి పన్ను చెల్లించి పురపాలక అభివృద్ధికి సహకరించాలి**

**మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ ప్రజలకు ఆస్థి పన్నులు, నల్లా బిల్లుల చెల్లింపుకు సంబంధించి తేదీ.30.03.2025 నాడు ఉగాది పండగ తేది. 31.03.2025 రంజాన్ పండుగ సెలవు దినములలో కూడా మున్సిపల్ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడమైనది. మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు ఇట్టి కౌంటర్ నందు ఆస్థి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించవలసినదిగా కొరడమైనది.

ఆస్తి పన్నులు, నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి దేవరకొండ పట్టణాభివృద్ధికి తోడ్పడగలరని కోరడమైనది.

## రంజాన్ పండగ సందర్భంగా ఖరాబుజా మీద రంజాన్ చిత్రం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని మైనారిటీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కోదురుపాక గ్రామం కి చెందిన ఎలుగందుల రాజు ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామానికి చెందిన తడిసిన దీక్షిత్ ఇద్దరు ఖరాబుజ మీద రంజాన్ చిత్రం మక్కా ఖాబా మీనర్ చంద్ నమాజ్ చేస్తున్న ముస్లిం మిత్రుడిని చెక్కరు పాఠశాల లో ఆర్ట్ టీచర్ ప్రముఖ సూక్ష్మ కళాకారులు గాలిపెల్లి చోళేశ్వర్ చారి ఆధ్వర్యంలో ఈ చిత్రాన్ని చేసినట్లు తెలిపారు. మతసమరశ్యాం చాటుతూ మిత్రులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పరు. పాఠశాల ప్రిన్స్ పాల్ పి.లక్ష్మీనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఆర్ట్ టీచర్ చోళేశ్వర్ చారి మాట్లాడుతూ విద్యార్తులు చేసిన వినూత్న చిత్రాన్ని ముస్లిం మిత్రులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. మరెన్నో చిత్రాలు ఇలా వేసి పేరు సంపదించుకోవాలి అని ఆశిస్తున్నాను అని తెలిపారు.

మరోసారి ముస్లిం మిత్రులకు మైనారిటీ పాఠశాల తరుపున రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట: ఇంద్రకరణ్ రెడ్డి



బిక్కనూర్ మార్చి 29 (నీలగిరి వార్త)

బిక్కనూర్ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. బిక్కనూర్ మండలం రాగట్లపల్లి గ్రామంలో రూ. 5 లక్షలతో చేపట్టనున్న సిమెంట్ రహదారి పనులను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ వసతుల మెరుగుదలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

